ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపరిపాలన దినోత్సవం బుధవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా సెప్టెంబర్ 17ను రాజకీయ పార్టీలు వేర్వేరు పేర్లతో కార్యక్రమాలు నిర్వహించాయి. తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. – సాక్షినెట్‌వర్క్


కల్లూరు: సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్


మధిర: బీజేపీ ఆధ్వర్యంలో నివాళి..


సత్తుపల్లిరూరల్: గంగారం బెటాలియన్‌లో..


వైరా: వైరా మున్సిపల్ కార్యాలయంలో..


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాల్టీలో..


సత్తుపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో..


కల్లూరురూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..


చింతకానిలో..


కొణిజర్ల: సీపీఎం ఆధ్వర్యంలో..


ముదిగొండ: మండలపరిషత్ కార్యాలయంలో..


వైరారూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..


ఎర్రుపాలెం: బీజేపీ ఆధ్వర్యంలో..


తల్లాడ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


కారేపల్లి: కారేపల్లి సొసైటీలో..


బోనకల్: సీపీఎం ఆధ్వర్యంలో..


బోనకల్: తహసీల్‌లో..


పెనుబల్లిలో..

ప్రజాపాలన ఉత్సవాల్లో గిరిజన బాలికలు


బాలికలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

కొణిజర్ల: ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో మండలం తనికెళ్లలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల బాలికలు పాల్గొన్నారు. వారు రూపొందించిన వివిధ వస్తువులు, గీచిన డ్రాయింగ్స్‌ను స్టాల్‌లో ప్రదర్శించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌లు స్టాల్‌ను సందర్శించి బాలికలను అభినందించారు.

క్లుప్తంగా

వచ్చే నెలలో క్రీడా పోటీలు

మధిర: వచ్చేనెల 13, 14 తేదీల్లో మండల స్థాయి, 15, 16 తేదీల్లో జోనల్‌స్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్టు మధిర టీవీఎం పాఠశాల హెచ్‌ఎం, ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం క్రీడల సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలస్థాయి, ఎర్రుపాలెం, మధిర, బోనకల్ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. హెచ్‌ఎం మురళిమోహన్, మధిర మండల, జోనల్ సెక్రెటరీ వై. చిన్ని, పీడీలు బి.చైతన్య, అపర్ణ, బి.శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్, సునీల్, ఆర్.రవి, నరసింహారావు పాల్గొన్నారు.

టైం టేబుల్ మార్పు పోరాట విజయమే

బోనకల్: మైనారిటీ గురుకులాల టైం టేబుల్ మార్పు టీఎస్‌యూటీఎఫ్ పోరాట విజయమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సంఘం సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. నాయకులు సద్దాబాబు, రంగారావు, గోపాల్‌రావు, సౌభాగ్యలక్ష్మి, కోటయ్య, నరేష్, హరికృష్ణ, గంగాభవాని ఉన్నారు.
మధిర: మైనార్టీ గురుకుల టైం టేబుల్ సవరణకు అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించి, చివరిగా టైమ్ టేబుల్ సవరణ సాధించామని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మైనార్టీ వింగ్ ప్రధాన కార్యదర్శి దామోదర్, జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్‌వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

కల్లూరు: నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మిషన్ భగీరథ కార్మికులు కోరారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పదేళ్లుగా బోనస్ ఇవ్వడం లేదని, ఎస్ఎస్ఆర రేట్లు ప్రకారం వేతనాలు ఇప్పించాలని కోరారు ఉబ్బన వేణుబాబు, అజ్మీరా లక్ష్మణ్, చింతలపూడి కృష్ణ, రవికుమార్, ప్రసాదరావు, ప్రభాకర్‌రావు, నవీన్, కె.బలరామ్ పాల్గొన్నారు.

జనసురక్ష కార్యక్రమం విజయవంతం


చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం రాజశేఖర్

పెనుబల్లి: మండల పరిధిలోని ముత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనసురక్షా కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ బీర రాజశేఖర్ మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల పీఏఐ క్లైయిమ్‌ను బి.హిమావతికి, రూ.20 లక్షల పీఎంజేజేఎంఐ బీమా క్లైయిమ్ చెక్కును బత్తుల సుజాతకు అందజేశారు. సత్తుపల్లి రూరల్ సీఐ ఎంఎల్ఎం లింగయ్య, ఎల్‌డీఎం రవిప్రసాద్, వీఎంబంజర ఎస్సై వెంకటేష్, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం మోహన్‌రావు, మేనేజర్ వసంత్, డిప్యూటీ మేనేజర్ డి.సురేష్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలే జార్జిరెడ్డికి నివాళి

వైరా: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణలపై భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడమే విద్యార్థి ఉద్యమ నాయకుడు జార్జిరెడ్డికి ఇచ్చే ఘనమైన నివాళని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అనిల్‌సాయి, జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, అన్నారు. మంగళవారం వైరాలో పీడీఎస్‌యూ మండల మహాసభలు జిల్లా సహాయ కార్యదర్శి శశికిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తున్నాయన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులందరినీ సంఘటితం చేసి ఉద్యమాలు నిర్వహించాలన్నారు. శ్రీను, నిఖిల్, రంజిత్, అశోక్, శ్రీలత, భాను, జాస్మిత, మైమూంజ, సౌమ్య, పూజ, గోపీచంద్ పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికులపై చిన్నచూపు


మాట్లాడుతున్న వెంకటయ్య

కారేపల్లి: పంచాయతీ కార్మికులు వెట్టిచాకిరికి గురవుతున్నారని, పాలక ప్రభుత్వాలకు పారిశుద్ధ్య కార్మికులపై చిన్నచూపు ఉందని, ఇది సరైన పద్ధతి కాదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాగంటి వెంకటయ్య అన్నారు. బుధవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్స్‌లో సీఐటీయూ జీపీ వర్కర్ల సంఘం జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, నాగరాజు, పెరుమళ్ల మోహన్‌రావు, నాయకులు కె.నరేందర్, బషీరుద్దీన్, ఎస్‌కె.హుస్సేన్, నాగేశ్వరరావు, వజ్జా రామారావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎర్రుపాలెం: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు మండల కేంద్రంలోని సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు గుంటి శైలజ, మండి చందన, ఉగ్గం వెంకటకృష్ణ, అంగిరేకుల సతీశ్, పసుపులేటి భార్గవ్‌కల్యాణ్, కుమ్మరి నితిన్, షేక్ నస్రీద్దున్ ఎంపికయ్యారు. బుధవారం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ దండెం సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాళ్లు నాగిరెడ్డి, సౌజన్య, మిర్యాల శ్యామ్‌ప్రసాద్, కళాశాల సిబ్బంది అభినందించారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

బోనకల్: బోనకల్ శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా యార్లగడ్డ శ్రీనివాసరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అధికారులు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బాణోతు జ్వాల, వరికూటి వెంకటి, పాసంగులపాటి అనిల్, మోదుగు మరియమ్మ, పిప్పర్లపాటి వెంకటేశ్వర్లులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, గాలి దుర్గారావు, తోటపల్లి స్వామి, గండపనేని సుధాకర్‌రావు, బీపీ నాయక్, వెంకటేశ్వర్లు, బండి పిల్లలమర్రి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, వంశీ, వేణు, గాలి రాము, జయకుమారి, హైమావతి, వరలక్ష్మీ, అరుణ్, అంజయ్య, సంజీవరావు, శ్రీకాంత్, సాయినాథ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బోనకల్: బోనకల్ ప్రైస్ స్కూల్ విద్యార్థులు సోచ్ సంస్థకు రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. అంధుల కోసం స్థాపించిన సోచ్ సంస్థకు విద్యార్థులు ఆర్థికసాయం చేయటం అభినందనీయమని కరస్పాండెంట్ అన్సార్ పాషా అన్నారు. స్కూల్ డైరెక్టర్ లాల్ మహ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, విద్యార్థులు, పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కల్లూరు: హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేళ్లూరి చిన్న యేసు, నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణిల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యబంజర్ గ్రామంలో తేజశ్ర భాను, తేజ బుధవారం దుప్పట్లు పంపిణీ చేసారు. డాక్టర్ బొడ్డపాటి దాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పోషణలోప పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ..

సత్తుపల్లిరూరల్: లోప పోషణ ఉన్న పిల్లలు సామాన్య స్థితికి వచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారపు అలవాట్లలో మార్పు తేవాలని ఐసీడీఎస్ సీడీపీఓ మెహరున్నీసా అన్నారు. పోషన్ బీ, పడాయ్ బీ కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తుపల్లిలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం రెండోరోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో డీసీపీఓ విష్ణువందన, సూపర్‌వైజర్లు గంగాజలం, వసంతరాణి, భవాని, మహాలక్ష్మి, కమల, రజిని, రమాదేవి, సుజాత, కో–ఆర్డినేటర్ ప్రసాద్, వెంకటేష్, విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

సత్తుపల్లిరూరల్: పెండింగ్‌బిల్లులు తక్షణమే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఎంఈఓ నక్కా రాజేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. నిమ్మటూరి రామకృష్ణ, బసవయ్య, తెలగారపు రామారావు, వెంకటమ్మ, రహిమున్నీసా, జె.వెంకటలక్ష్మి, పి.సావిత్రి, డి.రాధమ్మ, ఆర్.శివకుమారి, జరీనా, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, కనకదుర్గ, సత్యవతి, వసంత, కృష్ణవేణి, రాజిని, సీత పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చింతకాని: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎస్సై సువర్ణబాబు అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ నవీన్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య, అధ్యాపకులు కృష్ణార్జునరావు, వరప్రసాద్, వెంకటరెడ్డి, విజయ్, రాంబాబు, నాగేశ్వరరావు, ఐలేశ్వర్, శ్రీనివాసరావు, వీరాంజనేయులు, ఉష, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్లకు సన్మానం

సత్తుపల్లి: సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబును ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఫోరం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, ఉద్యోగులు దోమ ఆనంద్‌బాబును సత్కరించారు.
కల్లూరురూరల్: వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌ల ఫోరం ఉపాధ్యక్షురాలుగా కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజదేవిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నాయకులు తక్కెళ్లపాటి ప్రసాద్, నర్సింహారావు, తురాబ్‌అలీ, కాంతారావు, శీలం నాగిరెడ్డి, నర్సింహారావు, దామాల రాజు, ఇజ్జగాని శ్రీలత ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న సీఈఓకు..

బోనకల్: కష్టపడి పనిచేసే ఉద్యోగికి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని సొసైటీ చైర్మన్ బోయినపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల సహకార సంఘం సీఈఓగా పనిచేసి బదిలీపై వెళ్లిన బోయినపల్లి ఉమామహేశ్వరావును సన్మానించారు. మాజీ సొసైటీ చైర్మన్ కొంగర వెంకటనారాయణ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బందం నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, డైరెక్టర్లు షాజహాన్, కందికొండ శ్రీను, హుస్సేన్, కొరివి, ముస్తాఫా ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం జెడ్పీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం యశోద, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, సామేలు, శ్రీనివాసరెడ్డి, కర్నాటి సుధాకర్‌రెడ్డి, మేకల రమేష్, స్వర్ణ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కూడల్లి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

వైరా: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. మండలంలోని కొత్త ముసలిమడుగు గ్రామంలో ఉన్న గిరిజన సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా, మౌలిక సదుపాయాలు, డైట్ చార్జ్ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు విద్యార్థినులు, అధ్యాపకులు తాటిపూడి-కొత్త ముసలిముడుగు రోడ్డు అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని భట్టి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రోడ్డు నిర్మాణానికి అంచనా వ్యయం రూపొందించాలని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు తన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చింతకాని: ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని నాగిలిగొండలో పర్యటించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై ఆరా తీశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు పగడాలరాజు, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, మడుపల్లి భాస్కర్, మనోహర్‌బాబు, కొండపల్లి శేఖర్‌రెడ్డి, బందెల నాగార్జున్, చాట్ల రాజశేఖర్, ఏపూరి సత్యం, మద్దిని లక్ష్మయ్య, జమ్ముల కృష్ణారెడ్డి, పంది వీరభద్రం, షేక్ పకీర్ సాహెబ్, గడ్డం రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు కృషి

● ఎమ్మెల్యే రాందాస్‌నాయక్


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: రాష్ట్రంలోని మహిళలందరి ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వస్థ నారీ, సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా 12 రోజుల పాటు మహిళలందరికీ ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ అవసరమైన చికిత్సను స్పెషలిస్టు వైద్యులు ఇవ్వనున్నారని, సోమవరం పీహెచ్‌సీలో నాలుగు రోజుల పాటు స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ క్యార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ బాలు, సివిల్ సర్జన్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు, డాక్టర్ రవి, డాక్టర్ వరుణ్, డాక్టర్ విజయ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన మహిళలతోనే సమాజాభివృద్ధి

● ఎమ్మెల్యే రాగమయి


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రిలో అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళలకు ప్రత్యేక వివిధ విభాగాల వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించే మహిళా స్వస్థ నారీ సశక్త్ పరివార్ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణపనులను పరిశీలించి ఆయుధ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ టి.సీతారాం, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, గాదె చెన్నారావు, తోట సుజలరాణి, చల్లగుళ్ల నర్సింహారావు, డాక్టర్ వసుమతీదేవి, ప్రేమలత, ఎండి.కమల్‌పాషా, శివ, కరుణాకర్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

సత్తుపల్లిటౌన్: శ్రీవిశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను బుధవారం సత్తుపల్లి శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. మొగధంపురం రామకృష్ణ, మేడిది సత్యనారాయణ, మోహనాచారి, ఏడుకొండలు, అప్పలాచారి, రాంబాబు, గురుబ్రహ్మాచారి, రాజరత్నాచారి, ప్రసాద్, రవికుమార్, రామకృష్ణ, శ్రీహరి, పద్మ, పాల్గొన్నారు.
కొణిజర్ల: మండలకేంద్రంలో వేదపండితుడు సత్తెనపల్లి వీరాచారి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నెమలికొండ రామకృష్ణాచారి జెండా ఆవిష్కరించి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సూరంపల్లి రామారావు, సొసైటీ వైస్‌చైర్మన్ నెల్లూరి రమేష్, లక్ష్మయ్యచారి, శ్రీనివాసాచారి, సైదాచారి, సత్యనారాయణ, నాగబ్రహ్మ, వీరాచారి, నాగాచారి, విష్ణుమాచారి, ఓంకార్ పాల్గొన్నారు.
బోనకల్: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిస్కరణ చేశారు. మేడేపల్లి రామకోటాచారి, కృష్ణమాచారి, రవి, తుకారాంచారి ,రావుట్ల సత్యనారాయణ, శ్రీనివాసరావు, కల్యాణి పాల్గొన్నారు.
చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణులు జెండాను ఆవిష్కరించారు. నారోజు భద్రయ్య, రామడుగు వెంకటాచారి, రామాచారి, వేణుగోపాలాచారి, వెంకటాచారి, పిచ్చయ్య, భార్గవ్, పవన్, రవీంద్ర, వెంకటాచారి, పరభూషణాచారి, సత్యనారాయణ, సుబ్బాచారి, పర్వతాచారి,బ్రహ్మం పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

కారేపల్లి: స్వచ్ఛతా హీ సేవ 2025 స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలు సందర్భంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని సింగరేణి ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కారేపల్లి హైస్కూల్ విద్యార్థులతో అధికారులు కారేపల్లిలో ర్యాలీ నిర్వహించి, మెయిన్ రోడ్డులో చీపుర్లు పట్టి ఊడ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ జయరాజు, ఎంపీఓ రవీంద్రప్రసాద్, హైస్కూల్ హెచ్‌ఎం శ్యాంప్రసాద్ ఉన్నారు.
సత్తుపల్లిరూరల్: కిష్టారం ఓసీలో పీఓ నర్సింహారావు, మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఓసీ ఆవరణలో అధికారులు, ఉద్యోగులు చెత్త తొలగించారు. అధికారులు వెంకటేశ్వరరావు, బాబు, గోపికిషోర్, వీరప్రసాద్, మాధవరావు, రెహ్మాన్, భరణి, అఫ్రోజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో దేశం ప్రగతిపథం


సత్తుపల్లి: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామలింగేశ్వరరావు


మధిరలో..

మధిర: ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మధిర టౌన్, రూరల్ శాఖల ఆధ్వర్యంలో మధిరలో రక్తదాన, అన్నదాన శిబిరం నిర్వహించారు. యువ మోర్చా రాష్ట్ర నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్ సారథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, టౌన్, రూరల్ అధ్యక్షులు శివరాజ్, సుమంత్, శ్రీహరి చౌదరి, నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వరరావు, సోమేశ్వరరావు, యోగేశ్వరరావు, సాంబశివరావు, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారావు, రమేష్ ఉన్నారు.
సత్తుపల్లి: మోదీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మధుసూదన్‌రావు, వీరంరాజు, నరేష్, ప్రసాద్, శివకృష్ణ, నర్సింహారావు, ప్రభాకర్‌రెడ్డి, రాంబాబు, శ్రీనివాసరావు, రామారావు, బాలకృష్ణారెడ్డి, రహ్మతుల్లా, వసంతరావు ఉన్నారు.
తల్లాడ: మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వాస్పత్రిలో మండల వైద్యాధికారి ప్రత్యూష చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండల కార్యదర్శి రాయల రమేష్, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, గొల్లమండల నరేష్, కటికి నరసింహారావు, తొండపు మధు ఉన్నారు.
బోనకల్: మండలకేంద్రంలో బీజేపీ మండల నాయకులు కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ్, ఓబీసీ మండల అధ్యక్షులు మరీదు పరశురామ్, నాయకులు బోయినపల్లి గోపాల్, రామారావు, నాగశివాజీ, తదితరులు పాల్గొన్నారు.